సీహెచ్‌సీలో వైద్యుల కొరత

- కోట్లు వెచ్చించి ఆస్పత్రి నిర్మించారు..
- వైద్యుల భర్తీని విస్మరించారు..

గార్ల: గార్లలో రూ.5 కోట్లు వెచ్చించి 30పడకల సీహెచ్‌సీ ఆస్పత్రిని నిర్మించారు కాని, వైద్యుల భర్తీని విస్మరించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రి వైద్యుల కొరతతో కొట్టుమిట్టాడుతుంది. ఈ ఆస్పత్రిలో ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక స్పెషలిస్ట్, ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లు, ఒక డెంటల్ డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఉన్న డాక్టర్లు ప్రతీరోజు విధులకు వస్తే బాగుండేది. కాని డాక్టర్లు షిఫ్ట్ పద్ధతిలో రోజుకు ఒక్క డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తారు. రాత్రి సమయంలో వైద్యులు ఉండరు. రోజుకు 250మంది రోగులు వైద్యం కోసం వస్తుంటారు. 3ఏళ్ల క్రితం ఈ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వెళ్లింది. ప్రభుత్వం ఆస్పత్రిలో



గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రి

సకల సౌకర్యాలు ఆక్సిజన్ ప్లాంటు, స్కానింగ్, ఎక్స్‌రే, రక్త, మూత్ర పరీక్షల ల్యాబ్, అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తొర్రూరు, మరిపెడ, గూడూరు సీహెచ్‌సీ ఆస్పత్రుల్లో ఎక్కువగా ఉన్న డాక్టర్లను గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి డిప్యుటేషన్‌పై పంపించి, మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్యులను నియమించాలి



ఏడాది నుంచి ఈ ఆస్పత్రిలో ముగ్గురు డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో రోజుకు ఒకరు చొప్పున విధులకు హాజరవుతున్నారు. రాత్రి సమయంలో డాక్టర్లు ఉండరు. కేవలం సిస్టర్లు మాత్రమే ఉంటారు. కలెక్టర్ స్పందించి ఈ ఆస్పత్రికి సరిపడా స్పెషలిస్ట్ వైద్యులను భర్తీ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలి.

– అలువాల సత్యవతి, సీపీఎం మండల కార్యదర్శి

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నెహ్రూసెంటర్: విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సూచించారు. లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యుత్ పొదుపు ప్రగతి మలుపు అని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ జనగం నరేష్, డీఈ విజయ్, ఏడీఈ ప్రశాంత్, ఏఈ సంగీత, సబ్ ఇంజనీర్ రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలపాలిట వరం సీఎంఆర్ఎఫ్

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 205 మంది అనారోగ్య బాధితులకు రూ.56.06లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి ఆశాకిరణంలాంటిదని అభివర్ణించారు. కార్యక్రమంలో ఖలీల్, అల్లం నాగేశ్వరరావు, కురెల్లి సతీష్, భూక్య రవి, భూక్య శ్రీను, భూక్య దశ్ సింగ్, శంతన్ రామరాజు, సిరిపురం వీరన్న, కాసం లక్ష్మారెడ్డి, చిట్టెం వెంకన్న, ఎడ్ల రమేష్, గుగులోత్ రాములునాయక్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

చికెన్ వ్యర్థాలు వేస్తే చర్యలు



సాక్షి ఎఫెక్ట్..

మహబూబాబాద్: రోడ్ల పక్కన చికెన్ వ్యర్థాలు వేస్తే చికెన్ షాపుల నిర్వాహకులపై చర్య తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ హెచ్చరించారు. గత నెల 31న 'సాక్షి'లో రోడ్ల పక్కనే చికెన్ వ్యర్థాలు అనే శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన కమిషనర్ ఆ ప్రాంతంలో శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌ను ఆదేశించారు.

భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో బంగారు పతకం



గార్ల: జాతీయ స్థాయి ఆన్‌లైన్ భగవద్గీత కంఠస్థ పోటీల్లో గార్లకు చెందిన గంజి ఉమలత అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. గత నెల 21న కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు గణపతి సచ్చిదానంద స్వామి దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఉమలత భగవద్గీతలోని 18అధ్యాయాలు, 70శ్లోకాలను అవలీలగా కంఠస్థం చేసి, చదివి అందరిని అబ్బుర పరిచింది.

నలుగురు విద్యార్థులకు నవోదయ సీట్లు

కురవి: మండల కేంద్రంలోని సిద్ధార్థ, నాగార్జున పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులకు నవోదయలో సీట్లు లభించాయి. సిద్ధార్థ స్కూల్‌కు చెందిన బానోత్ శిరీష్ నాయక్‌కు సీటు లభించినట్లు పాఠశాల హెచ్‌ఎం అల్వాల కార్తీక్ బుధవారం తెలిపారు. అలాగే నాగార్జున స్కూల్‌కు చెందిన బోడ కుమార్, ఆంగోత్ హర్షవర్ధన్, సౌడం ప్రణవ్ సాయిలకు నవోదయలో సీట్లు వచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ రవి తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మరిపెడ: కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు యుగేందర్‌రెడ్డి, రవినాయక్, విజయ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తులను అందజేయాలి

మహబూబాబాద్: రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఆదాయం, కులం, తదితర జిరాక్స్ పత్రాలను పాస్‌ఫొటోను మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ నోముల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

కేసముద్రం: కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 8న దేశ వ్యాప్తంగా చేపట్టే నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బిల్లకంటి సూర్యం, ఆవుల కట్టయ్య, కందాలరంగయ్య, జానకీరాములు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం



దంతాలపల్లి: దాట్ల గ్రామంలో బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మహబూబాబాద్ అర్బన్: సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న ఆర్ఐ కృష్ణ ప్రసాద్

- ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం రెండో రోజు కొనసాగింది. దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల్లో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామన్నారు. దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, రేపోణి, దాట్ల గ్రామాల్లో కార్యకర్తలతో రాజ్యాంగాన్ని రక్షించుకుందామంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బట్టునాయక్, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, తొర్రూరు ఆర్డీఓ గణేష్, ఎంఈఓ శ్రీదేవి, మండల ప్రత్యేకాధికారి వీరన్న, ఆర్ఐ నజీముద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

బియ్యం తూకంలో తేడాపై ఫిర్యాదు

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో బుధవారం 28వ రేషన్‌షాపులో ఎలక్ట్రానిక్ కాంటాపై వేసిన బియ్యం తూకంలో తేడాపై వచ్చినట్లు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్ఐ బాబు ఆరేషన్‌షాపు వద్దకు చేరుకుని, ఎలక్ట్రానిక్ కాంటాను పరిశీలించారు. 10కేజీల బియ్యానికి గాను, 12 కేజీలు చూపిస్తుండడాన్ని గుర్తించి, కాంటాను సివిల్ సప్లయి అధికారులకు అందజేసినట్లు ఆర్ఐ తెలిపారు. తిరిగి ఆ కాంటాను సరిచేశారని, మొత్తానికి తూకంలో తేడాపై సదరు డీలర్‌పై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఆర్ఐ తెలిపారు.

ఎస్సైని కలిసిన గ్రామీణ వైద్యులు

చిన్నగూడూరు: ఆర్ఎంపీ అండ్ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్నగూడూరు నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు దేశగాని కృష్ణ, మండల కార్యదర్శి బీసు మల్లేష్, గ్రామీణ వైద్యులు రేసు వెంకన్న, వెంకటేశ్వర్లు, ఉపేందర్, కల్యాణ్ పాల్గొన్నారు.

వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న



తొర్రూరు: సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు



నెల్లికుదురులో: నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు



గార్ల: నివాళులర్పిస్తున్న గీత కార్మికులు



దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న గీత కార్మికులు

బహుజన చక్రవర్తి, విప్లవ వీరుడు సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ మాట్లాడుతూ.. వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న అన్నారు. ఆయన పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్

భూముల వేలాన్ని నిలిపివేయాలి



నెహ్రూసెంటర్: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్/కురవి/నెల్లికుదురు/డోర్నకల్/తొర్రూరు: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల వేలంపాట, అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల విద్యార్థులు చదువుకునేందుకు, ఉండేందుకు భూములు లేకుండా చేసేలా కుట్రలు చేస్తున్నారన్నారు. భూముల్లో యూనివర్శిటీకి సంబంధించిన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, నాయకులు సమ్మెట రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, రావుల రాజు, చీపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, సక్క సైదులు, బానోత్ వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, చాగంటి భాగ్యమ్మ పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు డ్రగ్స్, గంజాయి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ క్రైం, నేరాలు, డ్రగ్స్, నార్కోటిక్ అంశాలపై జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైబర్ క్రైం ఎస్సై బి.కరుణాకర్, టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, మసూద్ ఆహ్మద్, అధ్యాపకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో బాలికలను వేధిస్తే కొత్త చట్టాల అమలుపై విద్యార్థులకు షీటీం ఎస్సై సునంద విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు

గంగారం: సైబర్ మోసాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రవి కుమార్ అన్నారు. గంగారం మండలంలోని మడగూడెం గ్రామ యువతకు, కేజీబీవీ విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఎంతో మంది యువత లక్షల రూపాయలు పోగొట్టుకొని అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోను బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దన్నారు. అదేవిధంగా అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీనంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీని ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్ర మహాసభల్లో ఎన్నిక చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా జి.అనురాధా, ఉపాధ్యక్షులుగా ఎండి. జబ్బార్, పటేల్, ఉపేందర్‌రావు, కామల్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా గంట నాగయ్య, సహాయ కార్యదర్శులుగా బాలమల్లు, వెంకటనారాయణ, సురేష్, కోశాధికారిగా మురళీతో పాటు 17 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

లాఠీచార్జీని నిరసిస్తూ రాస్తారోకో

గార్ల: హైదరాబాద్‌లో యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జీ, అక్రమ అరెస్టులను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, పెద్ద వెంకటేశ్వర్లు, రమ, మౌనిక పాల్గొన్నారు.

కట్టకు రూ.5 చెల్లించాలి

గంగారం: వేసవికాలంలో ప్రభుత్వం చేపడుతున్న తునికాకు 50ఆకుల కట్టకు రూ.5 చెల్లించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ గంగారం, కొత్తగూడెం సంయుక్త మండలాల కార్యదర్శి పూణెం ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఈక భిక్షం, కుర్సం రంగన్న, జోగ రామయ్య, పుల్సం నాగేశ్వర్‌రావు, రవి కుమార్ పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం



నెల్లికుదురు: నిరుపేద ప్రజల కోసం ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. స్థానిక విశ్రాంతి భవనంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగతి సేవాసమితి అధ్యక్షుడు రామ్మూర్తి, వెంకన్న, రవీందర్, సుస్మిత, కవిత పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఉద్యోగులకు బుధవారం డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు సారయ్య, నబి, బిక్కు, మూర్తి, శ్రీనివాస్, చందులాల్, దస్‌సింగ్, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలి

డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో హైదరాబాద్ వెళ్లే చార్మినార్ ఎక్స్‌ప్రెస్ హాల్టుతోపాటు రద్దు చేసిన విజయవాడ ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం సికింద్రాబాద్ రేల్ నిలయంలో డీఆర్ఎం భరతేష్‌కుమార్‌కు డీఆర్‌యూసీసీ సభ్యుడు మైనుపాషా వినతిపత్రం అందించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ బి.రాజేష్ తెలిపారు. వెన్నారం గ్రామానికి చెందిన వ్యక్తిని కులం పేరుతో దూషించి, దాడి చేసిన ఉయ్యాలవాడకు చెందిన పెద్దిని అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

కురవి: ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డిమాండ్ చేశాడు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద ఈనెల 8వ తేదీన చలో హైదరాబాద్ ప్రజాధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భిక్షం, వీరన్న, రవి, నరసింహులు, సుమన్, వెంకన్న, సుభద్ర పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలోగల ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈమేరకు విద్యార్థులకు ఎంఈఓ కాలేరు యాదగిరి పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్, సీఆర్‌పీ స్వాతి, టీచర్లు మాధవీలత, చైతన్య, మహాలక్ష్మీ, మాధవి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చలివేంద్రంను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి షంషీర్, సూపర్ వైజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలి

దంతాలపల్లి: బహుజన చక్రవర్తి, విప్లవ వీరుడు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సలహాదారులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు కరుణ, యాకన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను గుర్తుంచుకోవాలి

గూడూరు: ఏప్రిల్‌లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులు జన్మించారని, వారిని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మోకాళ్ల వెంకన్న, బాలయ్య, ప్రభాకర్, రఘు పాల్గొన్నారు.

విరాళాల అందజేత

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం, శివాలయం, ముత్యాలమ్మ గుడి, బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ రూ.75వేల విరాళాన్ని అందించగా, ఇట్టి నగదును బీజేపీ జిల్లా నాయకులు బుధవారం నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, పాదిల నర్సింహారెడ్డి, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

రాంపురంలో..

మరిపెడ రూరల్: మండలంలోని రాంపురం గ్రామ యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రూ.30వేల విరాళాన్ని బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము నరేష్, కొమ్ము చంద్రశేఖర్, కోడి శ్రీకాంత్, వల్లపు లింగయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

గూడూరు: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యూపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సోనబోయిన రవిచంద్ర, ఆదినారాయణ, దూప్‌సింగ్, రమేశ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఆస్పత్రిలో బాలుడి మృతి..
వైద్యం వికటించడంతోనే చనిపోయాడని బంధువుల ఆరోపణ

తొర్రూరు: జ్వరంతో బాధపడుతున్న నాలుగు నెలల బాబుకు చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి బుధవారం డివిజన్ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన దంపతులు మహంకాళి రజిత, రామకృష్ణల నాలుగు నెలల కుమారుడు అభిమన్యు తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా తొర్రూరులోని ఓ ప్రైవేట్ పిల్లల ఆస్పత్రికి తీసుకువచ్చారు. బాలున్ని పరీక్షించిన వైద్యుడు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తీసుకెళ్లాలని సూచించాడు. కానీ వైద్యం అందించాలని చిన్నారి తల్లిదండ్రులు పట్టుబట్టడంతో వైద్యుడి సూచన మేరకు సిబ్బంది జ్వరానికి సంబంధించిన ఇంజక్షన్ వేశారు. అప్పటికే బాలుడి పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాగా ఇంజక్షన్ ఇవ్వడం వల్లే మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఆస్పత్రికి చేరుకుని ఆందోళన జరగకుండా సద్దుమణిగింపజేశారు. ఆస్పత్రికి తీసుకువచ్చినప్పటికే బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, ఇంజక్షన్ వల్ల చనిపోలేదని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. పోలీసుల వివరణ కోరగా ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని తెలిపారు. కాగా ఈ ఘటన నేపథ్యంలో మధ్యవర్తులు ఆస్పత్రి నిర్వాహకులతో మాట్లాడి రాజీ కుదర్చడంతో బాలుడిని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లినట్లు సమాచారం.

దొంగ బాబాల అరెస్ట్



దొంగ బాబాలను చూపుతున్న పోలీసులు

పెద్దవంగర: మాయమాటలు చెప్పి మహిళ బంగారాన్ని అపహరించిన దొంగబాబాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం గ్రామానికి చెందిన ఆలేటి గణేశ్, మోటం నాగరాజు అను ఇద్దరు వ్యక్తులు బాబా పేరిట అవతారం ఎత్తారు. ఇటీవల మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళకు తాము జ్యోతిష్యం చెబుతామని, మంచి జరుగుతుందని నమ్మబలికారు. నమ్మిన ఆ మహిళకు మత్తుమందుతో కలిపిన బొట్టుపెట్టి స్పృహ కోల్పోయేలా చేశారు. మహిళ చెవుల కమ్మలు, మాటీలు, సుమారు రూ.24వేల విలువ చేసే బంగారం వస్తువులను దొంగిలించి ఉడాయించారు. బాధితురాలు గత నెల 22వ తారీకున ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. బుధవారం నిందితులను నుంచి కమ్మలు, మాటీలను స్వాధీనం చేసుకున్నారు. సదరు దొంగ బాబాలను అదుపులోకి తీసుకొని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం స్టేషన్ అంబేడ్కర్ సెంటర్ వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు. మృతుడి వయస్సు 60 సంవత్సరాలు, ఎత్తు 5.3 ఉంటుందని, మెరూన్ కలర్ ప్యాంట్ ధరించాడని, ఎడమ కాలుకు గాయం సెప్టిక్ అయినట్లు ఉందని ఎస్సై తెలిపారు. వివరాలు తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన బుధవారం తెలిపారు.

సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మించాలి



సర్వే నిర్వహిస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో రహదారులను, డ్రెయినేజీ వ్యవస్థను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల వీరయ్య అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో అంతర్గత మట్టి రహదారులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా ఇంటింటా సర్వే నిర్వహించి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని మధుసూదన్, కొండ ఉప్పలయ్య, మండల నాయకులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య పాల్గొన్నారు.